విశాలాంధ్ర గోదావరి జిల్లా
ఏలూరు, పశ్చిమగోదావరి

వైఎస్ఆర్ పశు బీమా పథకాన్ని వినియోగించుకోవాలి

విశాలాంధ్ర-టి నరసాపురం: పశుపోషకులు వైఎస్ఆర్ పశుబీమా పథకాన్ని వినియోగించుకోవాలని టి నరసాపురం మండల పశు వైద్యాధికారి డాక్టర్ కె కోటేశ్వరరావు తెలిపారు. స్థానిక పశు వైద్యశాల వద్ద జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో చిన్న, సన్నకారు రైతులు పాడి పశువులు, గొర్రెలు, మేకల పెంపకం ద్వారా జీవనోపాధి సాగిస్తున్నారని ఆయన తెలిపారు. పాడి పశువులు, గొర్రెలు, మేకలు ప్రమాదవశాత్తు మరణిస్తే పశు పోషకులు ఆర్థికంగా నిలదొక్కు కొనేందుకు ప్రభుత్వం వైఎస్ ఆర్ పశు బీమా పథకాన్ని ప్రవేశపెట్టిందని ఆయన తెలిపారు. మేలు జాతి పశువుకు 30వేలు,నాటు పశువుకు 15 వేలు,గొర్రెలు, మేకలకు 6వేలు భీమా వర్తిస్తుందని ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకు రైతు భరోసా కేంద్రాలు,మండల పశు వైద్యశాల లో సంప్రదించాలని ఆయన తెలిపారు.

బూరుగగూడెంలో రామకోటయ్య బోణీ

విశాలాంధ్ర-చాట్రాయి: బూరుగగూడెంలో రాజకీయ కార్యక్రమాలకు రామకోటయ్య బోణీకొట్టారు. అభివృద్ధి అవినీతి అక్రమణల నిగ్గుతేల్చడానికి పదివేల మందితో ప్రజాసభ నిర్వహించ తలపెట్టినట్లు స్వతంత్ర అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే చిన్నం రామకోటయ్య తెలిపారు. అన్నమాట ప్రకారం ఆదివారం మధ్యాహ్నం తన అనుమయులతో కలిసి బూరుగుగూడెం గ్రామంలోని తన నూతన కార్యాలయంలో మండల కార్యవర్గ సమావేశ నిర్వహించి భవిష్యత్ కార్యాచరణపై విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 11న మండల కేంద్రమైన చాట్రాయి గ్రామంలో పదివేల మందికి పైగా జన సమీకరణ చేసి ప్రజా సభ పేరుతో బహిరంగ సభ నిర్వహించినట్లు తెలిపారు. నుండి బూరుగగూడెం గ్రామంలో గాని మండలంలో గాని ఎవరిని సరే భయపడకుండా ప్రజా సమస్యలపై స్పందించవచ్చని నెల తీయవచ్చు అన్నారు. వాటి సంగతి తేల్చడానికే తాను ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నట్లు తెలిపారు.

అంగన్వాడీల విజయవాడ కార్యక్రమానికి అనుమతులు లేవు

విశాలాంధ్ర-ఏలూరు క్రైమ్ : ముఖ్య మంత్రి జగన్ ఇంటి ముట్టడికి అంగన్వాడీ కార్యకర్తలు ఎవ్వరికీ విజయవాడ పోలీస్ వారి అనుమతులు లేవు అని, ఏలూరు జిల్లా నుండి అంగన్వాడీ కార్యకర్తలు విజయవాడకి వెళ్ళ వద్దు అని జిల్లా ఎస్ పి డి. మేరి ప్రశాంతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణ కొరకు పోలీస్ వారు తీసుకుంటున్న చర్యలను ఎవ్వరైనా ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం తీసుకొని చర్యలకు అంగన్వాడీ కార్యకర్తలు బాధ్యులు అని ఏలూరు జిల్లా ఎస్ పి డి మేరీ ప్రశాంతి హెచ్చరించారు.

ఎన్నికల హామీలు విస్మరించిన ప్రభుత్వాలు

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : కేంద్రంలో రెండవసారి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజా కంటక విధానాలను అమలుపరుస్తూ ప్రజలకు ఇచ్చిన ఎన్నికల వాగ్దానాలకు తిలోదకాలు ఇచ్చిందని జమ్మి శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రమైన కొయ్యలగూడెం పట్టణంలో సిపిఐ పార్టీ కార్యాలయం వద్ద పట్టణ శాఖ సమావేశం ఏర్పాటు చేశారు. మండల కార్యదర్శి జమ్మి శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో జగన్ రెడ్డి పరిపాలనతో ప్రజలు అష్ట కష్టాలను ఎదుర్కొంటున్నారని అన్నారు. నిత్యవసర వస్తువుల దరలు విపరీతంగా పెంచి, వివిధ రూపాలలో సామాన్య ప్రజలపై పెనుబారం మోపుతూ రాష్ట్ర ప్రజల నడ్డి విరుస్తున్నారని శ్రీనివాసరావు మండిపడ్డారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కూడా ఈ ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల సహాయక కార్యదర్శి తాడిగడప ఆంజనేయరాజు, మట్ట. రామకృష్ణ, బొబ్బర. నవీన్ పాల్గొన్నారు.

రామనామ సంకీర్తనలతో ఆబాల గోపాలం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : అయోధ్యలో బాల రాముని విగ్రహానికి ప్రాణ ప్రతిష్ట వేళ గ్రామాలు ఆబాలగోపాలంతో రామ నామ కీర్తనలు అలరారుతున్నాయి. జైశ్రీరామ్ అంటూ ఇంటింటికి తిరుగుతూ కొయ్యలగూడెంలోని పలు వీధులలో ఇంటింటికి కాషాయ పతాకాలను కడుతూ బాలలు ఆకట్టుకుంటున్నారు. బాలలు నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమానికి పెద్దలు పరవశిస్తూ ఆశీర్వచనాలు అందజేస్తున్నారు. ఇళ్ల వద్ద దుకాణాల వద్ద 200లకు పైగా జండాలను ఏర్పాటు చేస్తున్నారు.

నిరంతర స్ఫూర్తి ప్రదాత లెనిన్: ప్రభాకర్

విశాలాంధ్ర-ఏలూరు: నిరంతర స్ఫూర్తి ప్రదాత లెనిన్ అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్ అన్నారు. సీపీఐ ఏలూరు ఏలూరు ఏరియా ఆధ్వర్యంలో లెనిన్ 100వ వర్ధంతి కార్యక్రమం ఆర్.ఆర్.పేట,స్ఫూర్తి భవన్ నందు బుగ్గల ప్రభాకర్ అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా డేగా ప్రభాకర్ మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడ ఎర్రజెండా ఎగిరిన ఎక్కడ విప్లవం పురుడు పోసుకున్న దానికి ఆద్యుడు వి.ఐ.లెనిన్ అని కొనియాడారు. లెనిన్ మరణించి వందేళ్లు గడిచినా ఇంకా ఆయన చూపిన పోరాట మార్గం అనుసరణీయమని కొనియాడారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాడే ప్రతి ఒక్కరూ లెనిన్ చూపిన మార్గంలో పయనించి ఆయన ఆశ యాలను ఆచరణలో సాధించడమే మనమంతా ఆయ నకు ఇచ్చే నివాళి అని పిలుపునిచ్చారు. సీపీఐ ఏలూరు జిల్లా సమితి కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లా డుతూ కార్మిక, కర్షక నియంతృత్వం ద్వారానే సోషలిస్టు సమాజ ఏర్పాటు లక్ష్యం సాధ్యమవుతుందని నిజం చేసిన మహోన్నతుడు లెనిన్ అని కొనియాడారు. లెనిన్ సారధ్యాన విప్లవం విజయం సాధించిన తరువాత ప్రపంచవ్యాప్తంగా అనేక ఉద్యమాలు అక్టోబరు విప్లవం స్ఫూర్తిగా నిలిచిందని తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బండి వెంకటేశ్వర రావు మాట్లాడుతూ మొట్ట మొదట ప్యారి స్‌లో సోషలిస్టు ప్రభుత్వం ఏర్పడినా ఎక్కువ కాలం కొనసాగలేదన్నారు. కమ్యూనిజం సిద్ధాంత ఆధారంగా రష్యాలో లెనిన్ నాయకత్వాన కార్మిక రాజ్యం ఏర్పడిందని, తద్వారా ప్రపంచ వ్యాప్తంగా సోష లిస్టు ప్రభుత్వాలు ఏర్పడ్డాయని, అంతటి మహనీయుడు లెనిన్ అని ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్, సహాయ కార్యదర్శి కురెళ్ల వర ప్రసాద్,కార్యవర్గ సభ్యులు మావూరి విజయ, ఎం.ఏ హకీమ్, సమితి సభ్యులు నాగం అచ్యుత్, భజంత్రీ శ్రీనివాస రావు, బుగ్గల ప్రభాకర్, ఏఐటీయుసి ఏలూరు అధ్యక్షులు కే కృష్ణమాచార్యులు, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షు రాలు వర్మా శ్యామల,సహాయ కార్యదర్శి గొర్లి స్వాతి, కంద్రిగూడెం శాఖ కార్యదర్శి బి.కే ప్రసాద్,బేతా శంకర్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ, వైసీపీలను తరిమికొట్టాలి: సీపీఐ

విశాలాంధ్ర - కామవరపు కోట: కారల్ మార్క్స్ సిద్ధాంతానికి ఊపిరి పోసిన లెనిన్ ఆశలు ఆశయాల సాధన కోసం కేంద్రంలో గల మతోన్మాద బిజెపిని, రాష్ట్రంలోని అవకాశవాద వైసిపి ప్రభుత్వాలను తరిమి కొట్టి రాబోయే కాలంలో వామపక్ష ప్రజాతంత్ర లౌకిక శక్తులైన ఇండియా కూటమిని అధికారంలోకి తీసుకు రావడం ద్వారా ప్రభుత్వాలు ప్రజలకు అందుబాటులో ఉంటాయని అందుకు అవసరమైన ప్రజా ఉద్యమాలను చేపట్టి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎర్ర జెండా చేతబట్టి సిపిఐ ప్రజలతో మమేకం కావాలని ఆ పార్టీ మండల కార్యదర్శి టీవీఎస్ రాజు పిలుపునిచ్చారు. ఆదివారం కామవరపుకోట గోతుల సత్యనారాయణ సిమెంట్ వర్క్స్ ఆవరణలో జరిగిన లెనిన్ శత వర్ధంతి సమావేశం మండల కార్యవర్గ సభ్యుడు జీ సత్యనారాయణ అధ్యక్షతన జరిగినది. టీవీఎస్ రాజు మాట్లాడుతూ 1917 ఫిబ్రవరిలో రష్యాలో ప్రజ్వరిల్లిన బూర్జువా ప్రజాతంత్ర విప్లవం జార్ చక్రవర్తి రాచరికాన్ని కూలదోసి, అక్టోబర్ విప్లవానికి నాంది పలికిందన్నారు. రష్యా సోషలిస్ట్ ప్రభుత్వం నుండి భారత దేశానికి ఆనాడు అన్ని రకాల సహాయ సహకారాలు అందించిందన్నారు. ప్రపంచ దేశాలను ఆక్రమించి పెత్తనం చేద్దామని, యుద్ధానికి పోరుగున అమెరికన్ సామ్రాజ్యవాదం లాంటి సామ్రాజ్యవాదులు అందర్నీ తరిమి కొట్టి భారతదేశం లాంటి ప్రజాస్వామ్య దేశాలకు రష్యా అండగా నిలిచిందన్నారు. భారతదేశ పారిశ్రామిక, వ్యవసాయ అభివృద్ధికి సోషలిస్టు నమూనా, ఉమ్మడి వ్యవసాయ క్షేత్రాల అమలు చేయడం ద్వారా వ్యవసాయ అభివృద్ధి కూడా సహకరించిందన్నారు. స్వతంత్ర ఉద్యమానికి కను చూపుమేరలో కనిపించని కాషాయపుత్రులైన ఆర్ఎస్ఎస్ సంఘాలు బిజెపి లాంటి మతోన్మాద శక్తులు స్వాతంత్ర్యంలో పాల్గొనలేదని, మతోన్మాద శక్తులు రామ మందిరం పేరుతో భారతీయుల మనోభావాలకు అడ్డు తగులుతుందన్నారు. రాష్ట్రంలో ఉన్న వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు కూడా భారతదేశ గౌరవానికి భంగం కలిగించే రీతిలో మోడీ జపం చేసుకుంటూ తద్వారా వారిపై ఉన్న క్రిమినల్ కేసులను తమ అక్రమ ఆస్తులను కాపాడుకోవడం కోసం మోడీ కాళ్ల ముందు మోకరిల్లుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు చలమాల శ్రీనివాసరావు, మీనుగుల దుర్గారావు, ఏఐటీయూసీ నాయకులు కోతాటి వెంకటేశ్వరరావు, మారం సత్యనారాయణ, బివి రాఘవులు, నల్లమోతుల అప్పన్న, బాలిన రమణారావు, తదితరులు పాల్గొన్నారు.

జనసేనలోకి భారీ చేరికలు

విశాలాంధ్ర - పెంటపాడు: చింతపల్లి గ్రామం నుండి జనసేన మండల అధ్యక్షుడు పుల్లా బాబి అధ్యక్షతన కొండపల్లి నాగు, కోటిచుక్కల దర్గారావు ఆధ్వర్యంలో యిందుకూరి రామరాజు, వేములమంద శ్రీమన్నారా యణ(శివరాజు), యిందుకూరి శింగరాజు, వేములమంద పుల్లంరాజు, నడుంపల్లి సుబ్బరాజు వారి అనుచరులతో సుమారు 50 మందితో తాడేపల్లిగూడెం నియోజకవర్గం ఇంచార్జ్ బొలిశెట్టి శ్రీనివాస్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రజలు పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు సేవా కార్యక్రమాలు నచ్చి ఈ వైసీపీ అనే అడ్డుగోడలు పగలగొట్టుకొని స్వచ్ఛం దంగా జనసేన పార్టీలోకి రావడం ఆనందదాయకం అన్నారు. తాడేపల్లిగూడెం టౌన్ 9వ వార్డు నుంచి యువత జనసేనపార్టీ లోకి రావడం,యువతను ఉద్దేశించి కులాలకు మతాలకు యువత అండగా నిలబడితే వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో జనసేన అధికారంలోకి వస్తుందన్నారు. జనంలోకి జనసేన "టీ" గ్లాస్ అనే కార్యక్రమం పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు మా గాజు గ్లాస్ యొక్క గుర్తు ప్రజల్లోకి చేరే విధంగా ఈ కార్యక్రమం చేపట్టామని ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందని ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ముఖేష్, కేశవ, హరినాథ్, రామకృష్ణ లను బొలిశెట్టి అభినందించారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గం జనసేన నాయకులు, వీరమహిళలు, చింతపల్లి యువత, జనసైనికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

23న బాలలకు ఉచిత గుండె వైద్య శిబిరం

విశాలాంధ్ర -భీమవరం: బాలలకు సంబంధించిన గుండె వ్యాధులకు ఉచిత వైద్య శిబిరంను మంగళవారం ఉదయం మేంటేవారి తోటలోని అల్లూరి సీతారామరాజు భగత్ సింగ్ వైద్య సహాయ కేంద్రంలో నిర్వహిస్తున్నామని వసుధ ఫౌండేషన్ కన్వీనర్ ఇందుకూరి ప్రసాదరాజు తెలిపారు. వసుధ ఫౌండేషన్ వారి సహకారంతో విజయవాడ ఆంధ్రా హాస్పిటల్‌ు చెందిన పిల్లల గుండె వైద్య నిపుణులు డాక్టర్ కె.విక్రమ్ 15 సంవత్సరం లోపు వయసు ఉన్న పిల్లలను పరిశీలించి, 2డి ఎకో పరీక్షలు నిర్వహించి ఉచిత వైద్య చికిత్సలు అందిస్తారన్నారు.

కోర్టును గౌరవప్రదంగా నిర్వహించాలి

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం: చిరకాలంగా ఎదురు చూస్తున్న ఏడీజే కోర్టు తాడేపల్లిగూడెంలో ప్రారంభించామని, కోర్టును గౌరవ ప్రదంగా నిర్వహించుకో వాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అడ్మినిస్ట్రేటివ్ జడ్జి, జస్టిస్ బి.కృష్ణమోహన్ అన్నారు. తాడేపల్లిగూడెం కోర్టు సముదాయం భవనాలలో నూతనంగా మంజూరైన 11వ అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి కోర్టును ఆధునికరించి ఏర్పాటు చేసిన భవనంలో ఆదివారం కృష్ణమోహన్ ప్రారంభించారు. ఈయన వెంట హైకోర్టు సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ ఎంవి శేష సాయి, జస్టిస్ నైనాల జై సూర్య, జస్టిస్ సత్తి సుబ్బారెడ్డి, జస్టిస్ వి గోపాలకృష్ణారావు, జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి సి పురుషోత్తం కుమార్, ఏ డీజే కోర్టు ఇన్చార్జ్ బి సత్యవతి తొలిత అర్చకులు జడ్జిలకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. పోలీసు గౌరవ వందనం ఏ డీజే కోర్టును, జడ్జి చాంబర్ కార్యాలయం, రూమ్ లను జడ్జీలు ఏ డీజే కోర్టులో సర్వమత ప్రార్థనలు జడ్జి సత్యవతిచే కోర్టు సేవలు ప్రారంభింప న్యాయవాదుల సౌకర్యార్థం బార్ అసోసియేషన్ అధ్యక్షులు కేవీ అప్పిరెడ్డి ఆధ్వర్యంలో అసోసియేషన్ కార్యాలయంలోని రూమ్‌లో జడ్జిలచే సబ్ పోస్ట్ ఆఫీస్ అనంతరం కోర్టు భవనాల సముదాయం, కోర్టు వద్ద ఉన్న సబ్ జైలును అనంతరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొవ్వూరి అప్పిరెడ్డి అధ్యక్షతన, న్యాయవాదుల పర్యవేక్ష ణలో స్థానిక మాగంటి కళ్యాణ మండపంలో సభా కార్యక్రమం జరిగింది. న్యాయవా దులు కూనిరెడ్డి శ్రీనివాస్, టి.భోగేశ్వరరావులు సభను నిర్వహించారు. తొలుత చిన్నారులచే దేశ భక్తి గీతాలు, నృత్యాలు అలరించాయి. జ్యోతి ప్రజ్వలన గావించారు. హైకోర్టు సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ ఎ.వి.శేషసాయి మాట్లాడుతూ రెండు దశాబ్దాల కల సాకరమైన రోజు అన్నారు. భవిష్యత్తు తరాలకు, జూనియర్ న్యాయవాదులకు మార్గదర్శకంగా సీనియర్ న్యాయవాదులు పనిచేయాలని కోరారు. జస్టిస్ నైనాల జై సూర్య మాట్లాడుతూ యూత్ సభ్యులు ఉన్నత శిఖరాలకు చేరేందుకు చక్కగా ఉపయోగపడుతుందని తెలిపారు. జస్టిస్ సత్తి సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఏడీజే కోర్టు కల సహకారమైనందుకు తాడేపల్లి గూడెం వాసిగా గర్వపడుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో లా సెక్రటరీ జి. సత్యవర ప్రభాకర్ రావు, సీనియర్ సివిల్ జడ్జి కే ప్రకాష్ బాబు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సూర్య కిరణ్ శ్రీ, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి అన్నామణి, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి అరుంధతి, జిల్లాలోని జడ్జీలు, బార్ అసోసియేషన్ కార్యదర్శి దాసరి ఏకాంత, సీనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలపై కక్ష సాధింపు చర్యలు దుర్మార్గం

విశాలాంధ్ర - ఏలూరు: గత 41 రోజులుగా రాష్ట్రంలో ఉన్న అంగన్వాడి వర్కర్స్ ఆయాలు 1 లక్ష6వేల మంది తమ సమస్యల పరిష్కారానికై సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం సమ్మెను పరిష్కరించుటకు ఎటువంటి చర్యలు చేపట్టకుండా కక్ష సాధింపులు చర్యలు చేయడం చాలా దుర్మార్గం అని ఏఐటీయుసి రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు చలసాని వెంకట రామారావు విమర్శించారు. ఆదివారం ఏలూరులో ఏఐటీయుసి జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవనంలో ఏలూరు జిల్లా ఏఐటీయుసి కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస డాంగే అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రామారావు మాట్లాడుతూ అంగన్వాడి వర్కర్లు, ఆయాలు గొంతెమ్మ కోరికలు కోరడం లేదని 2019 ఎన్నికల సందర్భంగా జగన్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రిటైర్మెంట్ అయిన అంగన్వాడి వర్కర్లకు రూ.5 లక్షలు గ్రాట్యుటీ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి అంగన్వాడీలకు న్యాయం చేయాలని లేని పక్షంలో అంగన్వాడీల ఉద్యమం తీవ్రరూపం దాలుస్తదని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఏఐటీయుసి ఏలూరు జిల్లా కార్యదర్శి కంకిపాటి బుచ్చిబాబు మాట్లాడుతూ గత 40 రోజులుగా జిల్లాలో ఏఐటీయూసీ, ఏఐటీయూసీ అనుబంధ ఉద్యోగ,కార్మిక సంఘాలు నిర్వహించిన కార్యకలాపాల రిపోర్టుని సమర్పించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ,కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ సంయుక్త కిసాన్ మోర్చా కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా ఈనెల 26వ తేదీ రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా ఏలూరులో ట్రాక్టర్లు ఎడ్ల బండ్లు మోటార్ సైకిల్స్‌తో నిరసన ర్యాలీ జరుగుతుందని, ఆ ర్యాలీలో ఏఐటీయూసీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొవాలని సమావేశం నిర్ణయించింది. సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ జిల్లాలో ఏఐటీయుసి నిర్మాణానికి అభివృద్ధికి పార్టీపరంగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. సమావేశంలో ఏఐటీయుసి జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు, జిల్లా ఉప ప్రధాన కార్యదర్శులు తొర్లపాటి బాబు, చాట్ల పుల్లారావు, ఏఐటియుసి జిల్లా కోశాధికారి పుప్పాల కన్నబాబు, ఏలూరు ఏరియా కార్యదర్శి ఏఅప్పలరాజు, ఏపి మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు డి లక్ష్మణ్ మూర్తి, ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు భజంత్రీ శ్రీనివాసరావు, ఏపి అంగన్వాడి వర్కర్స్, ఆయాల అసోసియేషన్ జిల్లా కార్యదర్శి గంధం అంజమ్మ, ఏపి భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు సిహెచ్ శ్రీనివాసరావు మాట్లాడారు.

వైసీపీతోనే బహుజనుల అభివృద్ధి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర ఏలూరు: వైసీపీతోనే బహుజనుల సమగ్రాభివృద్ధి సాధ్యమని వైసీపీ ఏలూరు జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే ఆళ్ల నాని పేర్కొన్నారు. వైసీపీ ఏలూరు జిల్లా సర్వసభ్య సమావేశాన్ని జిల్లా అధ్యక్షులు ఆళ్ల నాని ఆధ్వర్యంలో స్థానిక క్రాంతి కళ్యాణ మండపంలో ఆదివారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వైసీపీ, జగన్ పట్ల ప్రజలు విశ్వాసం ఉన్నారని, మళ్లీ వైసీపీని అధికారంలోకి తీసుకురావడానికి, జగన్‌ని ముఖ్యమంత్రిని చేయడానికి ప్రజలు సిద్ధంగా వున్నారన్నారు. ప్రతిపక్షాల కుట్రలను క్షేత్ర స్థాయిలో తిప్పి కొట్టి, వాస్తవాలను వివరిస్తూ ప్రజలను చైతన్య పరచాలని శ్రేణులకు సూచించారు. వైసీపీ ఏలూరు పార్లమెంటు అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్ యాదవ్, పోలవరం అభ్యర్థి తెల్లం రాజ్యలక్ష్మి, చింతల పూడి అభ్యర్థి కంభం విజయరాజులను పార్టీ శ్రేణులకు పరిచయం చేశారు. ఎంపీ కోటగిరి శ్రీధర్, పౌర సరఫరాల శాఖ మంత్రి కారు మూరు నాగేశ్వర రావు, ఎమ్మెల్యేలు తెల్లం బాలరాజు, మేకా వెంకట ప్రతాప్ అప్పారావు, పుప్పాల వాసుబాబు, కొఠారు అబ్బయ్య చౌదరి, దూ లం నాగేశ్వరావు, ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, జిల్లా పరిషత్ చైర్మన్ ఘంటా పద్మశ్రీ, మేయర్ షేక్ నూర్జహాన్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలోకి చేరికలు

విశాలాంధ్ర-కొయ్యల గూడెం : బయ్యనగూడెం గ్రామంలో జరిగిన జయహో బీసీ సదస్సు టిడిపి మండల అధ్యక్షులు పారేపల్లి నరేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన వైసిపి నాయకులు బాలం పెద్ద అబ్బులు ఆధ్వర్యంలో వైసీపీ నుండి 150 మంది టిడిపిలోకి పెద్ద చేరారు. వీరిని టిడిపి ఏలూరు జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. బోరగం శ్రీనివాస్, దాసరి శ్యాం చంద్ర శేషు, పారెపల్లి రామారావు, మొడియం సూర్యచంద్ర రావు, చింతల వెంకటరమణ, కుంజా శుభాషిణి, జయవరపు శ్రీరామ చంద్ర మూర్తి, పరిమి రాంబాబు, శీలం వెంకటేశ్వరరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డాక్టర్ కృష్ణలతకు యంగ్ ఇన్వెస్టిగేటర్ అవార్డు

విశాలాంధ్ర - నూజివీడు టౌన్ : సెంట్రల్ జోన్ క్లినికల్ బయో కెమిస్ట్రీ జాతీయ మహా సభ, ఈనెల 19, 20 తేదీలలో మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్ లో జరిగింది. ఈ మహాసభలో పాల్గొన్న డాక్టర్ తమ్మినేని కృష్ణలత బయో కెమిస్ట్రీలో బ్రెస్ట్ క్యాన్సర్ పై ఒక ప్రజెంటేషన్ ఈ మహాసభలో ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమెకు "యంగ్ ఇన్వెస్టిగేటర్ అవార్డు" ప్రధానం చేశారు. డిపార్ట్మెంట్ ఆఫ్ బయో కెమిస్ట్రీ, ఎయిమ్స్ భోపాల్ సంయుక్తంగా ఈ కాన్ఫరెన్సు నిర్వహించారు. డాక్టర్ కృష్ణ లత కర్నూలు జిల్లా నాగిశెట్టిపల్లి గ్రామానికి చెందిన ఒక రైతు కుటుంబంలో జన్మించారు. ఢిల్లీ యూనివర్సిటీ నుండి డాక్టరెట్ పట్టా పొందారు. నూజివీడు మండలం వెంకటాద్రి పురం (అన్నవరం) గ్రామానికి చెందిన డాక్టర్ చలసాని అజయ్ ఘోషను వివాహం చేసుకున్నారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని రామారావు వీరి మామగారు. ప్రస్తుతం కర్ణాటక రాష్ట్రంలోని తుంకూరులోని సిద్ధగంగా మెడికల్ కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఆమె పని చేస్తున్నారు.

సంఘటిత పోరాటాలతోనే జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం

ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు సుబ్బారావు

విశాలాంధ్ర-భీమవరం: ప్రస్తుత పరిస్థితు ల్లో జర్నలిస్టులు సమస్యలను పరిష్కరించు కోవడానికి తమకు తాముగా సంఘటిత ఉద్యమాలు చేయాల్సిందేనని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపీ యూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షుడు ఐవి సుబ్బా రావు జర్నలిస్టులను కోరారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ జర్నలిస్టుల సమస్యలపై రాజీ లేకుండా, రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా పోరాటం చేస్తుంది ఒక్క ఏపీయూడబ్ల్యూ జే మాత్రమే అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా ఏపీయుడబ్ల్యుజె 36వ మహాసభ ఆదివారం వీరవాసరం తులసీ కన్వెన్షన్‌లో నిర్వహించారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షుడు జివిఎస్ఎన్ రాజు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన సుబ్బారావు మాట్లాడుతూ పోరాటాలలో సుదీర్ఘ చరిత్ర ఉన్న మన యూనియన్ రాష్ట్ర విభజన తరువాత 2014 నుంచి ఇప్పటివరకు అనేక సమస్యలపై దశలవారీగా పోరాటం చేస్తుందని గుర్తు చేశారు. రాష్ట్ర విభజన తరువాత నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కలిసి సమస్యలు వివరించామన్నారు. తదుపరి జర్నలిస్టులు సమస్యలపై మంత్రి కాలవ శ్రీనివాసు ఆధ్వర్యంలో పరిష్కారానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చి, తరువాత యూనియన్ విచ్ఛిన్నానికి ప్రయత్నాలు చేశారని గుర్తు చేశారు. తర్వాత 2019లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక కూడా ఇదేవిధంగా ప్రభుత్వ దృష్టికి జర్నలిస్టులు సమస్యలను వివరించే కార్యక్రమం చేపట్టమన్నారు. జూన్ నెల 13న ముఖ్యమంత్రిని కలిసామని చెప్పారు. గత ప్రభుత్వ సమస్యలు పక్కనపెట్టి తమ ప్రభుత్వం ఉగాది నాటికి పక్కా గృహాలు నిర్మించి ఇస్తామని, పెన్షన్ స్కీము గురించి ఇచ్చిన హామీ అంతవరకు నెరవేరలేదన్నారు. మళ్లీ ఇప్పుడు జర్నలిస్టులందరికీ 40 : 60 శాతం వాటాతో ఇళ్ల స్థలాలు ఇస్తామని మంత్రివర్గ ఉప సంఘం నియమించి ఇంత వరకు కార్యరూపం దాల్చలేదన్నారు. జర్నలిస్టుల సమస్యలను ఎప్పటికైనా స్థానికంగా ప్రజాప్రతినిధులను కలిసి, ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టాలని డిమాండ్ చేయాలని, హామీ తీసుకోవాలని జర్నలిస్టులను కోరారు. ఐజేయు కార్యదర్శి డి.సోమసుందర్ మాట్లాడుతూ ఎంతోమంది త్యాగాలతో ఏపీయూడబ్ల్యూజే 1957లో ఏర్పడిందన్నారు. వ్యవస్థాపకుడు మంగళంపల్లి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఏర్పడిన ఈ సంఘం మానికొండ చలపతిరావు నాయకత్వంలో దేశవ్యాప్త యూనియన్‌గా అభివృద్ధి సాధించిందని గుర్తు చేశారు. సంఘ టితం కోసం సంస్థాగతంగా జర్నలిస్టులు పోరాడాలని అన్నారు. దేశంలోని 15 రాష్ట్రాల్లో రిటైర్ జర్నలిస్టులకు ఫించను అంద జేస్తున్నారని. ప్రమాద భీమను పునరుద్ధరించాలని సోమసుందర్ డిమాండ్ చేశారు. ఐజేయు సభ్యుడు షేక్ బాబు మాట్లాడుతూ జర్నలిజంలోకి యువత ఎక్కువగా వస్తుందని చెప్పారు. వారు జర్నలిజం పోరాట చరిత్రను, సమస్యలపై పోరాటం చేసే అంశా లను తెలుసుకోవాలని కోరారు. ఎన్నో యూనియన్లు వస్తున్నాయి వెళు తున్నాయని, కానీ ట్రేడ్ యూనియన్ విధంగా ప్రోటోకాల్ పాటిస్తూ ప్రతి ఏటా రిటర్ను కూడా సమర్పిస్తున్నది ఒక ఏపీయు డబ్ల్యుయూజే మాత్రమే అన్నారు. చిన్న పత్రికల అసోసియేషన్ అధ్యక్షుడు(సామ్నా) ప్రస్తుతం చిన్న పత్రిక మనుగడ చాలా కష్టంగా ఉందన్నారు. నిబంధనల పేరుతో చిన్న పత్రికల సంక్షేమానికి, అక్రిడేషన్ మంజూరుకు తీవ్ర అవరోధం ఏర్పడుతుందన్నారు. విజయవాడ ప్రెస్ క్లబ్ సీనియర్ నాయకుడు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రస్తుతం విలేకరులకు రక్షణ చట్టం లేకుండా పోయిందన్నారు. ఇందుకోసం కృషి చేద్దామన్నారు. మీడియాపై పాలకులే దాడులు చేయిస్తున్నారని ఆయన విమర్శించారు. జర్నలిస్టులయూనియన్లు ఎన్నో పుట్టుకొస్తున్నాయని, వీటిని ఎదురించుతూ జర్నలిస్టుల హక్కులను కాపాడుతున్న కృషి చేస్తుందని తర్వాత ఉమ్మడి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు జీవీఎస్ఎన్ రాజు పేర్కొన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు మాట్లాడుతూ తను విద్యార్థి సంఘం తర్వాత పత్రిక రంగంలో 25 ఏళ్లు పైగా జర్నలిస్ట్‌గా పని చేశానని గుర్తు చేసుకున్నారు. ఈ సమస్యలకు పోరాటం చేయాలని తమ వంతు సహకారం అందిస్తామని చెప్పారు. ఏఐటియుసి కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు మాట్లాడుతూ విలేకరులకు రక్షణ చట్టాలు అవసరమని, అణిచివేతకు గురవుతున్నారని వాపోయారు. వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి భూపతి రాజు శ్రీనివాస వర్మ మాట్లాడుతూ వార్తల సేకరణలు విలేకరులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేసుకున్నారు. వారి సమస్యలను తమ పార్టీ నాయకత్వం ద్వారా కేంద్రం దృష్టికి తీసుకు వెళ్తానన్నారు. వీరవాసరం మండల పరిషత్ అధ్యక్షురాలు వీరవల్లి దుర్గభవాని మాట్లాడుతూ స్వాతంత్రోద్యమ కాలంలో పత్రికలు కీలక పాత్ర పోషించాయని అన్నారు. విలేకరులు ఎంతో కష్టపడి వార్తలు రాస్తున్నారని అన్నారు. వారికి ప్రభుత్వం న్యాయం చేయాల్సి ఉందన్నారు. తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వీరవల్లి చంద్రశేఖర్ మాట్లాడుతూ తాను కూడా చాలా కాలంగా రాజకీయాల్లో కొనసాగుతున్నానని, విలేకరులకు ఇంతవరకు సరైన న్యాయం జరగలేదని చెప్పారు. అనంతరం సభల నిర్వహణకు పూర్తి సహకారం అందించిన వీరవాసరం జర్నలిస్టు గోపాలకృష్ణను, కన్వెన్షన్ యజమాని మల్ల రాంబాబును, రాష్ట్ర నాయకులకు,రాజకీయ ప్రముఖులకు జ్ఞాపికలు అందజేసి శాలువాతో సత్కరించారు. తొలుత దివంగతులైన పాత్రికేయులకు నివాళులర్పించారు. చివరిగా జిల్లా నూతన కమిటీ ఎన్నికల గురించి ఎటువంటి వివాదం లేకుండా నిర్వహించిన వైనం గురించి ఎన్నికల రిటర్నింగ్ అధికారి రామరాజు వివరించారు. ఈ సమావేశంలో ఏపీ యు డబ్ల్యు జె ఉమ్మడి జిల్లా కార్యదర్శి వి ఎస్ సాయిబాబు, కమిటీ కన్వీనర్ గజపతి ప్రసాద్, భీమవరం ఏరియా ప్రెస్ క్లబ్

కోడి కత్తి శీను తల్లికి అండగా ఉంటాం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : ప్రజాస్వామ్య పద్ధతిలో కన్న బిడ్డ కోసం ఒక తల్లి చేస్తున్న దీక్షను పోలీసులు భగ్నం చేయడన్ని తెదేపా తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని ఏలూరు జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు చింతల వెంకటరమణ పేర్కొన్నారు. మండలంలో బయ్యనగూడెం గ్రామంలో మహిళలతో కలిసి వెంకటరమణ నిరసన తెలియజేశారు. కోడి కత్తి శ్రీను తల్లికి మద్దతుగా తెదేపా మహిళలంతా అండగా నిలుస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి సభ్యురాలు, పోలవరం నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు కుంజా సుభాషిణి, కొయ్యలగూడెం మండలం మహిళా మహిళా ప్రధాన కార్యదర్శి పెంద్యాల రమాదేవి, కొత్త రమ, నల్లపర్తి ఝాన్సీ,మల్లిపూడి శంకర్, వరిగేటి చిన్నబ్బి తదితరులు పాల్గొన్నారు.

గొప్ప విప్లవకారుడు లెనిన్: భీమారావు

విశాలాంధ్ర -భీమవరం: విప్లవోద్యమం ద్వారా రష్యాలో అసమానతలు, దోపిడీ లేని తొలి శ్రామిక రాజ్యాన్ని నెలకొల్పి,సోషలిస్టు సమాజ స్థాపనకు బాటలు వేసిన గొప్ప విప్లవకారుడు కామ్రేడ్ వి.ఐ.లెనిన్ అని సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు అన్నారు. సోషలిస్టు విప్లవ యోధుడు వి.ఐ.లెనిన్ శత వర్ధంతి సందర్భంగా ఆదివారం శ్రీనివాస థియేటర్ సెంటర్లో సీపీఐ స్థూపం వద్ద లెనిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భీమారావు మాట్లాడుతూ కారల్ మార్క్స్, ఎంగెల్స్ ల రచనలు కమ్యూనిస్టు ప్రణాళిక, దాస్ కాపిటల్ ఆధారంగా కార్మిక, రైతాంగ, శ్రామిక వర్గాలను ఏకం చేసి రష్యాలో జార్ చక్రవర్తుల అవినీతి, దోపిడీ నియంత పాలన అంతమొందించి అసమానతలు లేని సోషలిస్టు ప్రభుత్వాన్ని నెలకొల్పి ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన గొప్ప సోషలిస్టు విప్లవయోధుడు లెనిన్ అన్నారు. లెనిన్ మరణించి వందేళ్లు గడిచినా ఆయన విప్లవ పోరాట స్ఫూర్తి మానవ సమాజం మనుగడ సాగించనంత కాలం నిలిచే వుంటుందని కోనాల ఘనంగా నివాళులర్పించారు. సీపీఐ భీమవరం పట్టణ కార్యదర్శి సీహెచ్ రంగారావు, భీమవరం రూరల్ మండల కార్యదర్శి ఎం.సీతారాం ప్రసాద్, జిల్లా సమితి సభ్యులు మల్లుల శ్రీనివాసరావు , ఎఐటియుసి నాయకులు కిలారి మల్లేశ్వరరావు, సిపిఐ నాయకులు నాగిడి శాంతమూర్తి, ప్రజానాట్యమండలి కళాకారుడు ఛాన్ భాషా,ఏఐటీయూసీ నాయకులు ఎం.యాకోబు, బంగారు దుర్గారావు, యేలేటి లూథర్,ధనాల సత్యనారాయణ, బంగారు మోహనరావు,కిలారి శివకుమార్,కె.హర్షవర్ధన్ నివాళులర్పించారు.

TADEPALLIGUDEM MUNICIPALITY
E-PROCUREMENT TENDER NOTICE
Roc.No.2422/E1/2023-24 Dated : 22-01-2024

Sl No.	Name of the Work	Name of the Grant	Estimate Value (Rs in Lakhs)	Bid Downloading Start Date	Last Date for Receipt of Bids
1.	Civil, Water Supply & Electrical works- 03 Nos	General Funds	12.10	22-01-2024	29-01-2024

Full details can be had from the Municipal Engineering Department during working hours or visit Web site https://tender.apeprocurement.gov.in.
Commissioner
Tadepalligudem Municipality

పురపాలక సంఘ కార్యాలయము -నూజివీడు
ప్రకటన
ఆర్.నెం. సి.ఓ. 2356/2023/ఎ1 తేది : 19-01-2024
నూజివీడు పురపాలక సంఘం నందు రోజువారీ కూరగాయల మార్కెట్లు, మాంసము, చేపలు మార్కెట్లు, పశువులు, కోళ్ళ వధశాలలు మొదలగువాటిని ది. 01-04-2024 నుండి ఆశీలు వసూలు చేయుటకు సవరించిన రేట్ల వివరములు ది. 01-04-2024 నుండి అమలుకు పొందుపర్చబడిన ముసాయిదా గెజిట్ నోటిఫికేషన్ గౌరవ చైర్‌పర్సన్ నూజివీడు మునిసిపల్ కౌన్సిల్ వారి అనుమతి పొంది నూజివీడు పురపాలక సంఘం నందు మరియు అన్ని ప్రభుత్వ కార్యాలయముల యందు ఉంచబడినవి. కావున సదరు ముసాయిదా గెజిట్ నోటిఫికేషన్‌పై సలహాలు, సూచనలు ఇవ్వదలచినవారు ఈ ప్రకటన వెలువడిన రోజు నుండి 7 దినములలోపు అనగా ది. 27-01-2024వ తేదీ లోపుగా లిఖితపూర్వకముగా మున్సిపల్ కమిషనరు గారికి తెలియచేయవలసినదిగా కోరడమైనది.
కమీషనర్
నూజివీడు పురపాలక సంఘం

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE :: AT KAIKALUR
O.S.No.21/2021
Between:
1. Kollu Alivelu Manga Tayaru
2. Gantagoru Naga Kumari - Plaintiff
AND
1. Kammili Narayana Rao
2. Arja Santha Kumari
3. Kammili Krishna Kumari
4. Kammili Rama Krishna
5. Kollu Sunitha
6. Kammili Madhavi Latha
7. The Manager, S.B.I, Kaikalur.
- Defendants
To,
D-1: Kammili Narayana Rao,
S/o. Jagannadha Rao,
R/o. Govermement Hospital Back Side, Kaikalur, Eluru District.
D-2: Arja Santha Kumari,
W/o. Rama Mohana Rao,
R/o. 2-145A, Kaikalur, Kaikalur J.C.J.C.
పై నెంబరు దావాను వాదులు ప్రతివాదుల పై పార్టీషన్ నిమిత్తం దాఖలు చేసియున్నారు. సదరు దావాలో 1 టూ 2 ప్రతివాదులకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు మరియు ఐ.ఎ.నెం. 30/2021రులో నోటీసులు పంపినను 1 టూ 2 ప్రతివాదులు పుచ్చుకొనక కాలయాపన చేయుచున్నందున పబ్లికేషన్ ద్వారా దావా సమన్లు మరియు ఐ.ఎ.నెం. 30/2021రులో నోటీసులు అమలుకు శ్రీ కోర్టువారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. సదరు ఉత్తర్వుల ప్రకారం మీరు ది. 22-02-2024వ తేదీన ఉదయం 10:30 గం||లకు పై కోర్టునందు స్వయముగా గానీ, వకీలు గారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలున్న తెలుపుకొనవలెను. లేని యెడల మీపరోక్షమున తదుపరి ఉత్తర్వులు పొందబడును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం)
వాయిదా తేది: 22-02-2024
శ్రీ బి.లక్ష్మణరావు, వాదుల తరపు న్యాయవాది,
ఫోన్ నెం. 9441519535